# ఓటర్ల గమనిక నేడు, రేపు తొర్రూర్ మున్సిపల్ ఆఫీస్‌లో ప్రత్యేక కౌంటర్లు


- ఎస్ఐఆర్ ప్రోగ్రాంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫామ్స్ స్వీకరణ
- ఓటర్ల సాయం కోసం 10 హెల్ప్ డెస్క్‌ల ఏర్పాటు
- ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు అవకాశం
- తొర్రూర్ తహశీల్దార్ జి శ్రీనివాస్ ప్రకటన



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జులై 12: రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా సాగుతున్న 'ఎస్ ఐ ఆర్' ప్రోగ్రాం మున్సిపాలిటీ పరిధిలో వేగవంతమైంది. ఓటర్ల జాబితా సవరణ, ఎన్యుమరేషన్ ప్రక్రియపై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది.తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్ల సౌకర్యార్థం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు తొర్రూర్ తహశీల్దార్ జి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్యుమరేషన్ ఫామ్‌లను ఎలా నింపాలో తెలియక ఇబ్బంది పడే ఓటర్ల కోసం అధికారులు ఈ కేంద్రాల వద్ద ప్రత్యేక అవగాహన కల్పించనున్నారు.పూర్తి చేసిన ఫామ్‌లను అక్కడికక్కడే సేకరించేందుకు వీలుగా మున్సిపల్ కార్యాలయంలో మొత్తం 10 కౌంటర్లను సిద్ధం చేశారు.సోమవారం నేడు, మంగళవారం రేపు సమయం: ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు స్థలం మున్సిపాలిటీ కార్యాలయం, తొర్రూరు.పట్టణ ప్రజలందరూ ఈ రెండు రోజుల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తొర్రూర్ తహశీల్దార్ జి శ్రీనివాస్ కోరారు.ఓటర్ల జాబితాలో తమ పేరు ఎలాంటి తప్పులు లేకుండా, యథావిధిగా కొనసాగేలా చూసుకోవడానికి ఈ ప్రక్రియ అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. కౌంటర్ల వద్ద రద్దీ కాకుండా ప్రజలంతా క్రమశిక్షణతో వ్యవహరించి, సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# స్వాములవారి లింగోటం చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం







తొలి అక్షరం/చౌటుప్పల్ జులై 12: చౌటుప్పల్ మండలంలోని స్వాములవారి లింగోటం చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షులుగా తడక నరసింహ, ఉపాధ్యక్షులుగా అందే నరసింహ, కార్యదర్శిగా కోడం గణేష్, డైరెక్టర్లుగా కందగట్ల కిషన్, కోమటి గోవర్ధన్, గర్దాసు సత్యనారాయణ, తాటి రవి, మహిళా డైరెక్టర్లుగా గంజి శోభ, వనం సంతోష ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చౌటుప్పల్ పురపాలక చైర్‌పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం, సంఘ అభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గత పాలకవర్గ అధ్యక్షులు జిల్లా లక్ష్మీనారాయణ, గడ్డం భాస్కర్, కంచి గణేష్, కోడం సత్యనారాయణతో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ భీమిడి ప్రదీప్, ఉపసర్పంచ్ బాతరాజు ధనుంజయ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ చిన్నగోని అంజయ్య,ఢిల్లీ మాధవరెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, పద్మశాలి కుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

**- ధర్మోజీ గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ**





తొలి అక్షరం/చౌటుప్పల్ జులై 12: పేదల సొంతింటి కలను నిజం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేద కుటుంబాలకు వరంగా మారిందని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ అన్నారు.చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామంలో ఊదరి సుశీలగోపాల్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ జువ్వి నర్సింహ్మ నూతన గృహాన్ని ప్రారంభించి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఈ ఇల్లు మంజూరైందని తెలిపారు. గ్రామంలోని ఇల్లు లేని ప్రతి అర్హ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గృహప్రవేశం అనంతరం లబ్ధిదారులు ఊదరి సుశీలగోపాల్ దంపతులు రాష్ట్ర ప్రభుత్వానికి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాచకొండ భార్గవ్, జీడిముడ్ల శోభ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, మాజీ వార్డు సభ్యుడు రాచకొండ వెంకటేశం, చెన్నోజు విజయ్ చారి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఊదరి నర్సింహ, ఊదరి స్వామి, ఊదరి రవి, ఐతరాజు శ్రీకాంత్, వల్లభోతు నరేష్, కొంతం మధు, జంగం సందీప్, వల్లభోతు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకొండూరులో దళితవాడ సర్వే సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలి: గంగదేవి సైదులు






తొలి అక్షరం/చౌటుప్పల్,జూలై 12:తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (సీపీఎం) చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్దకొండూరు గ్రామంలోని దళితవాడలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, మౌలిక వసతులు, గృహాలు, పింఛన్లు, ఉపాధి హామీ వంటి సమస్యలను పరిశీలించి నమోదు చేశారు.గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, గ్రామపంచాయతీ తాగునీటిని కూడా డబ్బులు చెల్లించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు వంటి కనీస మౌలిక వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.నిరుపేద దళిత కుటుంబాలకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు వెంటనే మంజూరు చేయాలని, ఇప్పటికే ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రభుత్వం బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయడంతో పాటు, మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ హామీని అమలు చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.గ్రామంలోని నిరుపేదలకు ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు మంజూరు చేసి, ఉపాధి పనులు కల్పించాలని కూడా గ్రామ ప్రజలు కోరారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగదేవి సైదులు మాట్లాడుతూ, పెద్దకొండూరు గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మండల అధికారులు, గ్రామ పాలకవర్గం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలను నిర్లక్ష్యం చేస్తే గ్రామ ప్రజలను సమీకరించి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చింతల సుదర్శన్, మండల కార్యదర్శి యాట బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మానే సాలయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు జక్కిడి దేవేందర్ రెడ్డి, శాఖ కార్యదర్శి జక్కిడి రమణారెడ్డి, నాయకులు జక్కిడి అంజిరెడ్డి, జక్కిడి బాల్‌రెడ్డి, గూడూరు మురళీధర్ రెడ్డి, సంజీవ్ రమేష్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు గండని లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం.. మోడల్ స్కూల్ రోడ్డు ఎప్పుడు బాగు చేస్తారు?"

## మోడల్ స్కూల్ రోడ్డు దుస్థితి.. వెంటనే మరమ్మతులు చేపట్టాలి

తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 12: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని ఆదర్శ మోడల్ స్కూల్‌కు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంగా మారడంతో విద్యార్థులు, ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వాటర్ పైప్‌లైన్ పనులు పూర్తయిన అనంతరం రోడ్డును సక్రమంగా పునరుద్ధరించకపోవడంతో రహదారి దెబ్బతింది. దీంతో ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, ఆటోల్లో ప్రయాణించే చిన్నారులు గుంతల కారణంగా నడుము నొప్పులతో ఇబ్బంది పడుతున్నారని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం వస్తే బురద, ఎండాకాలంలో దుమ్ముతో రాకపోకలు మరింత దుర్భరంగా మారుతున్నాయి.అదేవిధంగా పాత ఎమ్మార్వో కార్యాలయం నుంచి లక్కారం గ్రామానికి వెళ్లే రహదారి కూడా పూర్తిగా దెబ్బతిన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ రెండు రహదారుల మరమ్మతులను అత్యవసరంగా చేపట్టి ప్రజలకు, విద్యార్థులకు ఇబ్బందులు తొలగించాలని వారు కోరుతున్నారు.మున్సిపల్ చైర్మన్, కమిషనర్ వెంటనే స్పందించి మోడల్ స్కూల్ రోడ్డు, పాత ఎమ్మార్వో కార్యాలయంలక్కారం రహదారి మరమ్మతులను చేపట్టి ప్రజల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు విజ్ఞప్తి చేశారు.




# కాంగ్రెస్‌ను నమ్ముకుని కష్టపడ్డ యువ నాయకుడు చెరుకు లింగస్వామి గౌడ్‌కు గుర్తింపు దక్కేనా..?



తొలి అక్షరం/చౌటుప్పల్,జూలై 12: చౌటుప్పల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, ఉద్యమకారుడు చెరుకు లింగస్వామి గౌడ్ పార్టీ బలోపేతం కోసం ఎన్నో సంవత్సరాలుగా నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనూ, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై పోరాటాలు, నిరసన కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు.పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వాలనే అభిప్రాయం కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది. చౌటుప్పల్ ప్రాంతంలో పార్టీ విస్తరణకు కృషి చేసిన చెరుకు లింగస్వామి గౌడ్‌కు సంస్థాగత పదవి లేదా ప్రభుత్వ నామినేటెడ్ పదవి రూపంలో అవకాశం కల్పించాలని పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.నాయకత్వం పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన యువ నాయకులను ప్రోత్సహిస్తే మరింత మంది యువత పార్టీ వైపు ఆకర్షితులవుతారని వారు అభిప్రాయపడుతున్నారు. పార్టీ పట్ల విశ్వాసంతో పనిచేస్తున్న చెరుకు లింగస్వామి గౌడ్ సేవలను గుర్తించి సముచిత గౌరవం కల్పిస్తారా లేదా అనే అంశంపై ప్రస్తుతం చౌటుప్పల్ రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గర్దాస్ విక్రమ్



తొలి అక్షరం/రామన్నపేట జూలై 12:చౌటుప్పల్ ఎమ్మెస్ గార్డెన్స్ లో జరిగిన ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన 11వ వార్డ్ సభ్యులు వరికుప్పల స్వామి సోదరుడు,వరికుప్పల వెంకటేష్ -నిర్మల కూతురు మానస వివాహ నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బోదాస్ లక్ష్మీనారాయణ, చేనేత సహకార సంఘం అధ్యక్షులు రవ్వ నరసింహ, మాజీ ఉపసర్పంచ్ సింగనబోయిన జంగయ్య యాదవ్, బిఆర్ఎస్ నాయకులు మంటి లింగస్వామి,పల్లపు శ్రీను, బోదాస్ నరేష్, వరికుప్పల భాస్కర్ తదితరులు నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్నారు

# దాసరి కొమురయ్య పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులురంజిత్ రెడ్డి

**-మండల అధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహాన్**

తొలి అక్షరం/నెక్కొండ జూలై 12:వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన నీలగిరి మెస్ అధినేత దాసరి శ్రీను (హాచ్ శ్రీను ) తండ్రి దాసరి కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల అధ్యక్షుడు లావుడ్య తిరుమల్ చౌహాన్,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ ,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్,సొసైటీ డైరెక్టర్ కేవీ సుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పోలిశెట్టి భాను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి చల్లా పాపిరెడ్డి,గుంటుపల్లి ప్రభాకర్ రావు పేరాల ఉపేందర్, గ్రామ పార్టీ నాయకులు పార్థివదే హాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



